ముల్కనూరు దవాఖానను అప్‌గ్రేడ్ చేస్తాం

మంత్రి పొన్నం ప్రభాకర్

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

భీమదేవరపల్లి, జనవరి 29 : ముల్కనూరు దవాఖానను అప్‌గ్రేడ్ చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో పల్లె దవాఖాన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముల్కనూరులో జనాభా అధికంగా ఉండడంతో పాటు చుట్టూ గ్రామాలకు కేంద్రంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో మాట్లాడి దవాఖానను అప్‌గ్రేడ్ చేస్తానని హామీ ఇచ్చారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా ఇప్పటికే చర్యలు తీసుకున్నామని చెప్పారు. గ్రామాల్లో నిలిచిపోయిన రోడ్ల పనులను వేగంగా పూర్తి చేస్తామన్నారు. అనంతరం గట్టనర్సింగాపూర్, చంటయ్యపల్లి, రసూల్‌పల్లి, మల్లారం, బొల్లోనిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఎంపీపీ జక్కుల అనిత, సర్పంచ్‌లు మాడుగుల కొండయ్య, ఎర్రబెల్లి ప్రమీల, గుంటి ఓదెలు, గూడెల్లి రాజిరెడ్డి, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేశ్, అప్పని పద్మ, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో భాస్కర్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు యాకూబ్‌పాషా, ఉమాశ్రీ, కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు, ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్, ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల పదవీ కాలం పొడిగించాలి

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

కమలాపూర్, జనవరి 29 : సర్పంచ్‌ల పదవీ కాలం పొడిగించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీపీ తడక రాణి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. తొలుత బీఆర్ఎస్ నాయకులు బస్టాండ్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ తీశారు. అనంతరం సభలో మాట్లాడుతూ జీపీలకు ప్రత్యేకాధికారులను నియమించొద్దని, సర్పంచ్‌లకే అధికారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు అప్పులు చేసి జీపీ భవనాలను నిర్మించారని, మంత్రులు ఈ నెల 31న ప్రారంభించేలా చూడాలన్నారు. లేదంటే మేమే ప్రారంభిస్తామని, అధికారులు సహకరించాలన్నారు. మండలంలో డీబీఎం 24, 22 కాల్వల నుంచి రైతులకు సాగునీళ్లు అందించాలన్నారు. సభకు గైర్హాజరైన నీటిపారుదల శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలోని 12 గ్రామాలు కుడా పరిధిలో ఉన్నాయని, దీంతో నూతన నిర్మాణాలకు అనుమతులు రావడం కష్టంగా ఉందని సర్పంచ్‌లు చెప్పడంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కల్యాణి, సింగిల్ విండో చైర్మన్ సంపత్‌రావు, ఎంపీడీవో బాబు, తహసీల్దార్ మాధవి పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి : ఎమ్మెల్యే దొంతి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 29 : వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. సోమవారం నర్సంపేటలోని క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో మిషన్‌భగీరథ పైపులైన్ పనులు త్వరగా పూర్తి చేయించాలన్నారు. నర్సంపేట పట్టణంలోనూ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులతో గ్రామాల వారీగా పనులను సమీక్షించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంజినీర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఆర్థికసాయం

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ, జనవరి 29 : మండలంతో పాటు గ్రేటర్ 15,16వ డివిజన్‌లోని 84 మంది లబ్ధిదారులకు కోనాయిమాకుల రైతు వేదికలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సోమవారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండ్లి ముహూర్తం పెట్టుకోగానే కల్యాణలక్ష్మికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి ఆడబిడ్డ వివాహానికి ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరైన చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో వీరేశం, ఎంపీపీ భీమగాని సౌజన్య, వైస్ ఎంపీపీ రడం శ్రావ్య, సర్పంచ్ ఆకుల ప్రవంతి, నాయకులు చడా కొమురారెడ్డి, శ్రీనివాస్, సంతోష్, నాగరాజు పాల్గొన్నారు.

పోచమ్మతండా జీపీ భవనం ప్రారంభం..

సంగెం : మండలంలోని పోచమ్మతండా జీపీ భవనాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కందకట్ల కళావతి, సర్పంచ్ రమాదేవి, రవీందర్, శ్రీనివాస్, తిరుపతి, ఎంపీడీవో రవీందర్, పీఆర్ డీఈ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

రైల్వే జంక్షన్‌లో ఉమ్మితే చర్యలు

కాజీపేటలో ఏర్పాటు చేసిన స్పిట్ బిన్

కాజీపేట, జనవరి 29 : రైల్వే జంక్షన్ పరిసరాల్లో ప్రయాణికులు ఉమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్ నాయక్ హెచ్చరించారు. కాజీపేట స్టేషన్ ప్రాంగణంలో రైల్వే అధికారులు సోమవారం ఉమ్మి తొట్టీలను ఏర్పాటు చేసి, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా రైల్వే ప్లాట్‌ఫారంపై పలు చోట్ల (స్పిట్ బిన్) ఉమ్మి తొట్టీలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ సత్య నారాయణ రెడ్డి, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సజ్జన్ లాల్, రవీందర్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
DPO శాఖ, వరంగల్ అర్బన్ జిల్లా, రీజినల్ ఆఫీస్ : వరంగల్

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, DPO శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత: శ్రీ మహమ్మద్ అబ్దుల్ యాకూబ్ పాషా, తండ్రి మహమ్మద్ అబ్దుల్ నబీ & మహమ్మద్ ఫిరోజ్, తండ్రి. మహమ్మద్ అబ్దుల్ యాకూబ్ పాషా,** R/o 16-1-161, SRR. తోట కరీమాబాద్, వరంగల్ సిటీ మరియు జిల్లా వారికి **17.11.2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **17.11.2023** నాటికి **రూ. 11,33,512.27 పై (పదకొండు లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల పన్నెండు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే)** మరియు **18.11.2023 నుండి** కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ।। వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించులేటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **24 జనవరి 2024న** నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **17.11.2023** నాటికి **రూ. 11,33,512.27 పై (పదకొండు లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల పన్నెండు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే)** మరియు **18.11.2023** నుండి దానిపై వడ్డీ, వ్యయాలు మొ।। వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్,** DPO **శాఖ** చార్జ్‌కు లోబడి పూటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ
వరంగల్ సిటీ మరియు జిల్లా, SRR తోట కరీమాబాద్ వద్ద గల 297.00 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన 102.40 చ.గజాలు లేదా 85.61 చ.మీటర్లకు సమానమైన విస్తీర్ణం, ఇం.నం. 16-1-166/1 కలిగిన ఖాళీ స్థలంతో సహా ACC షీట్స్ రూఫ్‌తో కవర్ చేయబడిన నివాస ఇల్లు కలిగిన ఆస్తి యావత్తూ మరియు **సరిహద్దులు : తూర్పు :** 30'-0' వెడల్పు CC రోడ్, **పడమర:** ఇతరుల ఖాళీ ప్లాట్, **ఉత్తరం:** ఎం. కుమార స్వామి ఇంటి నం. 16-1-165, **దక్షిణం:** కె. లక్ష్మణ్ ఇంటి నం. 16-1-166.

తేదీ: 24.01.2024
ప్రదేశం: వరంగల్
A/c No: 73134479191
సం/- అధీకృత అధికారి/
చీఫ్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.

గ్రీవెన్స్ వినతులు వెంటనే పరిష్కరిస్తాం

- పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యేకాధికారులు
- గ్రేటర్ కమిషనర్ రిజ్వాన్ బాషా

బల్దియా గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

వరంగల్, జనవరి 29 : గ్రీవెన్స్ వినతుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం బల్దియా గ్రీవెన్స్‌లో ఆయన వినతులు స్వీకరించారు. 40వ డివిజన్‌లో స్మార్ట్‌సిటీ నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని కమిషనర్‌కు కార్పొరేటర్ మరుపల్ల రవి విన్నవించారు. డివిజన్‌లో మంజూరైన అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని కోరారు. మెట్టబావి సమీపంలోని శ్రీనగర్‌లో 30 ఫీట్ల రోడ్డును అక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. గోకుల్ నగర్‌లో నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని, వెంటనే తొలగించాలని స్థానికులు విన్నవించారు. గ్రీవెన్స్‌లో మొత్తం 103 వినతులు వచ్చాయి. అదనపు కమిషనర్లు అనీసుర్ రషీద్, రవీందర్ యాదవ్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, హెచ్‌వో రమేశ్, టీపీఆర్‌వో రాజేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

పక్కాగా పారిశుధ్య పనులు..

గ్రేటర్‌లో పారిశుధ్యం కోసం డివిజన్ల వారీగా ప్రత్యేకాధికారులను నియమిస్తామని కమిషనర్ తెలిపారు. గ్రీవెన్స్ అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో తప్పనిసరిగా 30 నుంచి 40 వరకు పారిశుధ్య కార్మికులు విధుల్లో ఉండాలన్నారు. విలీన గ్రామాల్లో 40 మంది పని చేయాలన్నారు. విధుల్లో ఉండని కార్మికులను తొలగిస్తామని హెచ్చరించారు. రోజు సీఎంహెచ్‌వో శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం టౌన్ ప్లానింగ్, పన్నుల విభాగం అధికారులకు పలు సూచనలు చేశారు.

బల్దియాలో పన్నుల మేళా..

బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్నుల మేళా నిర్వహించనున్నట్లు కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. పన్నుల సమస్యలను మేళాలో పరిష్కరిస్తామన్నారు. ప్రతి బుధవారం ఉదయం 11 నుంచి 2 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. నూతన గృహాలకు ఇంటి పన్ను మదింపు, ఇంటి పన్నులు, యాజమాని పేరు, ఇంటి నంబర్ సవరణ తదితర సమస్యలకు పరిష్కరిస్తామన్నారు.

దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

హనుమకొండ, జనవరి 29: గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేలా అయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలపై 102 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్‌కు ఏర్పాట్లు చేయండి..

ఫిబ్రవరిలో జరుగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 86 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష ఏర్పాట్ల వివరాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గోపాల్ కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో డీఆర్‌వో వైవీ గణేశ్, సీఐ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఆర్టీసీ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్, పోస్టల్ శాఖ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, ఎన్పీడీసీఎల్ ఏడీఈ అశోక్, డివిజనల్ పంచాయతీ అధికారి సుదర్శన్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు దరఖాస్తుల వెల్లువ

దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

ఖిలావరంగల్, జనవరి 29 : వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 103 దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఎనుమాముల మార్కెట్ సమీపంలోని రెడ్డిపాలంలో నూతనంగా నిర్మిస్తున్న సెల్ టవర్‌ను ఊరి బయట నిర్మించాలని కోరుతూ స్థానికులు 30 మంది కలెక్టరేట్‌కు ఫిర్యాదు చేశారు. రాయపర్తి మండలంలోని తిరుమలాయపల్లి క్రాస్ నుంచి టేకే తండా మీదుగా గన్నారం దాకా నిర్మిస్తున్న నూతన రోడ్డులో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఎమ్మార్పీఎస్ నాయకుడు శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలకు చెందిన మెస్ బిల్లులు చెల్లించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. భూములకు సంబంధించి 47 ఫిర్యాదులు, జీడబ్ల్యూఎంసీవి 13, డీపీవోవి 6, తదితర విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్డీవో పీడీ వసంతరావు, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు వాసుచంద్ర, కృష్ణవేణి, జడ్పీసీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.

గురుకులం నుంచి విద్యార్థి పరార్

వెంబడించి పట్టుకున్న సిబ్బంది

శాయంపేట, జనవరి 29 : శాయంపేలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాల నుంచి సోమవారం ఓ విద్యార్థి పరారయ్యాడు. అయితే సిబ్బంది తేరుకుని అతడిని పట్టుకున్నారు. గురుకులంలో ఆరో తరగతి చదువుతున్న శివమణి పాఠశాల నుంచి పారిపోయాడు. ఆదివారమే అతడిని తల్లిదండ్రులు గురుకులంలో చేర్పించి వెళ్లిపోయారు. అయితే సోమవారం మధ్యాహ్నం తర్వాత శివమణి గురుకులం నుంచి బయటకు వచ్చాడు. మాందారిపేట ప్రధాన దారిపై ఉండి లిఫ్ట అడిగి బైక్‌పై పారిపోయే ప్రయత్నం చేశాడు. గమనించిన గురుకుల సిబ్బంది అక్కడికి చేరుకుని వెంబడించి విద్యార్థిని పట్టుకుని గురుకులానికి తీసుకెళ్లారు. అనంతరం అతడి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

ఖిలావరంగల్, జనవరి 29 : శివనగర్‌లో డ్రైనేజీపై నిర్మించిన అక్రమ కట్టడాలను బల్దియా సిబ్బంది సోమవారం కూల్చేశారు. మెట్టబావి శివారులోని నాలాను కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్న స్థానికుల సమాచారం మేరకు.. ఎక్స్‌కవేటర్ సాయంతో సిబ్బంది అక్రమ నిర్మాణాలను తొలగించారు.

రెండు కిలోల గంజాయి స్వాధీనం

సుబేదారి, జనవరి 29 : హసన్‌పర్తిలో సోమవారం బరుపాటి చంద్రతేజ నివాసంలో దాడులు నిర్వహించి 2కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎక్సైజ్ సీఐ రామకృష్ణ తెలిపారు. దాడుల్లో సిబ్బంది బీ రమేశ్, సీహెచ్ రమేశ్, భద్రయ్య పాల్గొన్నారు.

దాబాలో మద్యం స్వాధీనం

కమలాపూర్, జనవరి 29 : మండల కేంద్రంలోని ఆర్ఆర్ దాబాలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం తనిఖీ చేశారు. అనుమతి లేకుండా విక్రయిస్తున్న రూ. 45,800 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ బాబులాల్ తెలిపారు. మద్యం బాటిళ్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

కుట్టు మిషన్ల అందజేత

కరీమాబాద్, జనవరి29 : మహిళలు సైతం ఆర్థికాభివృద్ధిని సాధించాలని 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని మహిళా కమ్యూనిటీ హాల్‌లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీసీఎల్ అధికారి రమేశ్, ఏడీ అశోక్, ట్రైనర్ సబిత, ఇన్‌చార్జి రాజు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ డివైడర్ల ఏర్పాటు

హసన్‌పర్తి, జనవరి 29 : హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి హెచ్చరికల బోర్డులు, ప్లాస్టిక్ డివైడర్లు ఏర్పాటు చేయాలని సీఐ తుమ్మ గోపికి కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ ఆదేశించడంతో సోమవారం డివైడర్లు ఏర్పాటు చేశారు. ఎస్సై అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఆడపిల్లలను రక్షించాలి

శాయంపేట, జనవరి 29 : ఆడపిల్లలను రక్షించే బాధ్యత అందరిదని ఐసీడీఎస్ పరకాల సీడీపీవో భాగ్యలక్ష్మి అన్నారు. నేరేడుపల్లి జడ్పీహెచ్ఎస్‌లో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం పై బాలికలకు అవగాహన కల్పించారు. హెచ్ఎం మాధవి, సూపర్‌వైజర్లు మంజుల, లావణ్య పాల్గొన్నారు.

నేడు గణేశ్‌నగర్‌లో వైద్య శిబిరం

పోచమ్మమైదాన్, జనవరి 29 : వరంగల్ వికాస తరంగిణి ఆధ్వర్యంలో దేశాయిపేట రోడ్డులోని టీచర్స్ కాలనీ, గణేశ్‌నగర్‌లోని శ్రీ ఆది మహాలక్ష్మి గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 30న మంగళవారం ఉదయం 10 గంటలకు మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ విప్‌ను స్వీకరించని ముగ్గురిపై చర్యలు

బీఆర్ఎస్ కౌన్సిలర్లతో ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, జనవరి 29 : బీఆర్ఎస్ విప్‌ను స్వీకరించని చైర్మన్, ఇద్దరు కౌన్సిలర్లపై చర్యలు తీసుకుంటామని పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం నర్సంపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లతో ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్‌పై అవిశ్వాసానికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మంగళవారం ఓటింగ్ కోసం సమావేశాన్ని అధికారులు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సమావేశానికి చైర్మన్ గుంటి రజినీకిషన్, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, ఎండీ పాషా గైర్హాజరయ్యారు. ఈ ముగ్గురు కొన్నిరోజులుగా పార్టీకి అందుబాటులోకి రావడం లేదు. కాగా, క్యాంపులను నిర్వహించడానికి బీఆర్ఎస్ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే పెద్ది తెలిపారు. పార్టీ నిర్ణయాన్ని విప్ ద్వారా సభ్యులకు అందజేయగా, 15 మంది సభ్యులు మాత్రమే అనుకూలంగా స్వీకరించారని పేర్కొన్నారు. విప్ తీసుకోవడానికి అందుబాటులోకి రాని ముగ్గురు సభ్యులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

చెన్నారావుపేట/నల్లబెల్లి : కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. చెన్నారావుపేట మండలంలోని బోడ మాణిక్యంతండాకు చెందిన సురేశ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. జడ్పీటీసీ పత్తినాయక్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు రఫీ, బాల్నె వెంకన్న, సర్పంచ్ ఆనంద్ పాల్గొన్నారు. కాగా, నల్లబెల్లి మండలంలోని నారక్కపేటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్, సింగిల్‌విండో డైరెక్టర్ చెన్నమల్ల నర్సయ్య మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, నాయకులు ప్రవీణ్‌గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, చెంద్రమౌళి, శ్రీనివాస్‌గుప్త, రామారావు, రవి, తిరుపతి పాల్గొన్నారు.

వార్షికోత్సవంలో మాట్లాడుతున్న వీసీ రమేశ్

విద్యను మించిన ఆస్తిలేదు : కేయూ వీసీ

ఐనవోలు, జనవరి 29 : మనిషి జీవితంలో విద్యను మించిన ఆస్తిలేదని కేయూ వీసీ తాటికొండ రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని పున్నేల్ క్రాస్ సమీపంలోని ఏకశిల విద్యా సంస్థల వార్షికోత్సవంలో మామునూర్ డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి, విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ప్రతినిధులు శివప్రసాద్, రమణ, ఆడ్మిన్ ఇన్‌చార్జి ఎండీ బాబు, వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ మధుమతి, జడ్పీ వైస్‌చైర్మన్ శ్రీరాములు

ఐనవోలు, జనవరి 29 : మండలంలోని రాంనగర్‌లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములుతో కలిసి ఎంపీపీ మార్నేని మధుమతి సోమవారం ప్రారంభించారు. అనంతరం పంచాయతీ భవనం కోసం భూమి ఇచ్చిన దాతలను పంచాయతీ పాలకవర్గం సన్మానించింది. సర్పంచ్ బోయినపల్లి శ్రీనివాస్, పీపీ శ్యాంసుందర్‌రావు, ఉప సర్పంచ్ ఈద సుధాకర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అన్నారం షరీఫ్ ఉర్సు

పర్వతగిరి, జనవరి 29 : ప్రసిద్ధ అన్నారం షరీఫ్ దర్గాలో ఉర్సును సోమవారం మూడో రోజు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దీపారాధన నిర్వహించి, కత్‌ముల్ ఖురాన్ గ్రంథపఠనంతో ఉత్సవాలు ముగిశాయని ముజావర్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు బాబాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

హనుమకొండ, జనవరి 29 : విద్యారంగ సమస్యలను పరిష్కరించాల